మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

నూతన కలెక్టరేట్‌ను ప్రారంభించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు హాజరు కానున్న సీఎం

ఎంవిఎస్ కళాశాల మైదానంలో ముఖ్యమంత్రి బహిరంగ సభ

సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# డిసెంబర్ 4న.. జిల్లాకు సీఎం రాక..!



సీఎం కెసిఆర్ పాల్గొనే బహిరంగ సభ స్థలిని పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, నవంబరు 20 ప్రభాతవార్త : డిసెంబర్ 4న రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పర్యటించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి జిల్లా కేంద్రానికి వస్తున్నారని ఆయన అన్నారు. ఆదివారం ఆయన జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి పాల్గొనే భారీ బహిరంగ సభకు సంబంధించి ఎంవిఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం రాకముందు ఇదే గ్రౌండ్‌లో స్వరాష్ట్రం కోసం కెసిఆర్ సమావేశం జరిగిందని, ఇప్పుడు మళ్లీ ఇక్కడే రాష్ట్రం ఏర్పడ్డాక భారీ బహిరంగ సభ నిర్వహించుకుంటున్నామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అన్ని జిల్లాస్థాయి ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోట కొలువై ప్రజలకు సేవలు అందించే విధంగా తీర్చిదిద్దిన ఘనత దేశంలో ఒక్క మన రాష్ట్రంలో మాత్రమే సాధ్యమైందని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ముందు చూపుతో అన్ని జిల్లా కేంద్రాల్లో సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణాలు చేపట్టారని అన్నారు. ఇందువల్ల ప్రజలు ఎన్ని పనులు ఉన్నా ఒకేచోట పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. కలెక్టరేట్ కోసం హైవే పక్కనే స్థలం లభించడం అదృష్టమని, ప్రజలందరికి అందుబాటులో అధికారలు ఉండనున్నారని తెలిపారు. కొత్త కలెక్టరేట్ ప్రారంభోత్సవంతో పాటు పాత కలెక్టరేట్ స్థానంలో నిర్మించనున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి సీఎం కెసిఆర్ శంకుస్థాపన చేస్తారని మంత్రి తెలిపారు. ఒక్క ఏడాదిలో పనులు పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. బస్టాండ్ సమీపంలో నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. మిని ట్యాంక్ బండ్ వద్ద చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు. డిసెంబర్ నెలలోనే నర్సింగ్ కళాశాల ప్రారంభం అవుతుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఆర్అండ్‌బి ఈఈ స్వామి, మున్సిపల్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, బెంజిమిన్, మున్సిపల్ ఛైర్మన్ కె.సి నర్సింహులు, ఇతర జిల్లా అధికారులు ఉన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు..

శాస్త్ర పరిశోధనల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహించాలి..
ఎమ్మెల్సీ కాటెపల్లి జనార్దన్ రెడ్డి..
ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం..
విద్యార్థులు లక్ష్యసాధనతో ఉన్నత స్థాయికి చేరుకోవాలి..
జిల్లా పరిషత్ ఛైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి.
వనపర్తిలో ముగిసిన రెండు రోజుల జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన...



వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి



వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి జిల్లా పరిషత్ ఛైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 20 ప్రభాతవార్త: విద్యార్థులలో ఉండే సృజనాత్మకతను వెలికి తీసెలా వారిని ప్రోత్సహించాలని, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం వారి నూతన ఆలోచనలకు పునాది అని విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని శాసనమండలి సభ్యులు కాటేపల్లి జనార్ధన్ రెడ్డి సూచించారు. ఆదివారం వనపర్తి పట్టణంలో సూర్యచంద్ర ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 50వ జవహర్‌లాల్ నెహ్రూ వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శనలో భాగంగా జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన 2022-23 ముగింపు కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఛైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం శాస్త్రవేత్తలు శాస్త్రం, సాంకేతిక అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారని ఆయన అన్నారు. పర్యావరణ కాలుష్యం ఏర్పడుతున్నందున ప్లాస్టిక్ నిర్మూలించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని, ఆదిశగా పట్టుదలతో, ఏకాగ్రతతో లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన సూచించారు. అబ్దుల్‌కలాం జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శప్రయానమని, సాధారణ స్థితి నుండి శాస్త్రవేత్తగా ఉన్నత స్థాయికి ఎదిగారని ఆయన గుర్తు చేశారు. సాంకేతికత ఎంతో ఆకట్టుకున్నాయని సేంద్రియ ఉత్పత్తుల ద్వారా పండించిన ధాన్యాలను ప్రదర్శనలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తృణధాన్యాల వాడకం, ఆరోగ్యం, గ్లోబల్ వార్మింగ్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో 296 మంది విదాయర్థులు పాల్గొన్నారని పిల్లలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. వనపర్తి జిల్లా విద్యా రంగానికి అత్యధిక నిధులు సమకూర్చడం జరిగిందని ఆయన సూచించారు. ప్రజలు మూఢనమ్మకాలు, మూఢవిశ్వాసాను పారద్రోలి, శాస్త్ర సాంకేతికతను అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. ఇలాంటి ప్రదర్శనల ద్వారా విద్యార్థులలో విజ్ఞానం, మేదస్సు అభివృద్ధి చెందుతుందని ఆయన వివరించారు. మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించిన అధికారులు, సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులు మాత్రమే విద్యార్థులను చైతన్యం చేయగలరని ఆయన అన్నారు. గోపాల్‌పేట హైస్కూల్ విద్యార్థులు చెత్త నిండనప్పుడు అలారం మోగే విధంగా తయారు చేసినందున వారికి బహుమతి సన్మానం అందజేశారు. విద్యాశాఖ అధికారి రవీందర్ మాట్లాడుతూ మంత్రి నిరంజన్ రెడ్డి రూ.1లక్ష తన జీవితంలో నుండి వైజ్ఞానిక ప్రదర్శనకు అందజేశారని వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేసిన జడ్పీ ఛైర్మెన్ కు, అధికారులు అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. సైన్సు అధికారి శ్రీనివాస్, డా.మురళీ రూ.50వేలు జడ్పీ ఛైర్మెన్ అన్ని ఏర్పాట్లు చేశారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం నిర్వహించారు. మౌనిక, యమున, గుజ్జుల సాయికుమార్, భరతల సింధు, కార్తీక్, వీరేష్, శివ, మాజీహ మిస్ బాగ్, అంకిత విద్యార్థులకు వివిధ ప్రదర్శనలలో విజేతలుగా నిలిచినట్లు జడ్పీ ఛైర్మెన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రవీందర్, జడ్పీ వైస్ ఛైర్మెన్ వామన్ గౌడ్, జిల్లా సైన్సు అధికారి శ్రీనివాస్, పాఠశాల యజమాని వెంకటేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపల్ వహీదా రెహ్మాన్, అబ్జర్వర్ శంకరయ్య, ప్రాజెక్టు అసోసియేట్ ఇన్స్పెక్టర్ అబ్జర్వర్ సుబ్రత్ కుమార్ బరిక్, ఫిజిక్స్ లెక్చరర్ ఉదయ్ కుమార్, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, ఏఎంఓ చంద్రశేఖర్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.



ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి ని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులు



జడ్పీ ఛైర్మెన్ ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులు



వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను అభినందించి మెమొంటోలు, ప్రశంసా పత్రాలను అందజేస్తున్న దృశ్యం



ఎన్‌సీసీ విద్యార్థులను అభినందించిన ప్రజా ప్రతినిధులు

# నెరవేరనున్న కౌకుంట్లవాసుల చిరకాల కోరిక..!

- మండలం పరిధిలో 12 గ్రామాలు
- ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు భవనాలు సిద్ధం
- కౌకుంట్ల కొత్తమండలానికి త్వరలో శ్రీకారం

**దేవరకద్ర, నవంబరు20 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలోని కౌకుంట్ల కొత్తమండలంగా ఏర్పాటవుతుంది. దీంతో ఆ గ్రామస్థుల చిరకాలకోరిక నెరవేరే సయమం ఆసన్నమైంది. దీనికి త్వరలో ముహూర్తం ఖరారుకానుంది. దీనికి గాను అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో 13 కొత్త మండలాలను ఏర్పాటు చేస్తూ ఇదివరకే ఉత్తర్వులు విడుదల చేసింది. అందులో ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని దేవరకద్ర మండలంలోని కౌకుంట్ల, నారాయణపేట జిల్లాలోని గుండుమాల్, కొత్తపల్లె గ్రామాలను కొత్త మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. దీంతో దేవరకద్ర మండలంలోని ఓ మేజర్‌గ్రామ పంచాయతీగా ఉన్న కౌకుంట్ల ప్రస్తుతం కొత్త మండలంగా ఏర్పాటు అవుతుంది. త్వరలో కౌకుంట్ల కొత్తమండలానికి శ్రీకారం చుట్టనున్నారు. దీనికి గాను కొత్త మండలం ఏర్పాటు అవుతున్న నేపథ్యంతో తహశీల్దార్, వ్యవసాయశాఖ, యంఈఓ కార్యాలయాల ఏర్పాటుకు భవనాలను కూడ సిద్దం చేశారు. వేరే కార్యాలయాల ఏర్పాటుకు భవనాలను సిద్దం చేస్తున్నారు.

**కొత్త మండలం పరిదిలో 12 గ్రామాలు..**

కౌకుంట్ల కొత్త మండలం పరిధిలో 12 గ్రామాలను చేర్చారు.



కౌకుంట్ల గ్రామం

ఇందులో పాత దేవరకద్ర మండంలోని కౌకుంట్లతో పాటు వెంకటగిరి, వెంకంపల్లి, పేరూర్, రేకులంపల్లి, ఇప్రంపల్లి, పుట్టపల్లి, రాజోలి గ్రామాలను చేర్చారు. అలాగే చిన్నచింతకుంట మండలంలోని ముచ్చింతల, అప్పంపల్లి, తిరుమలాపూర్, దాసర్‌పల్లి గ్రామాలను చేర్చారు.

**ఇచ్చిన హామిని నెరవేర్చిన ఎమ్మెల్యే ఆల..**

కౌకుంట్లను కొత్త మండలంగా ఏర్పాటు చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామస్థులకు గతంలో స్పష్టమైన హామి ఇచ్చారు. అట్టి హామిని ఎమ్మెల్యే నెరవేర్చారు. దీంతో గ్రామస్థులకు ఎమ్మెల్యే ఇచ్చిన హామి నెరవేరినట్లైంది. కౌకుంట్లను కొత్త మండలంగా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు గతంలో దాదాపు నెల రోజుల పాటు రిలే నరాహారదీక్ష చేశారు. గ్రామస్థుల ఆ కృషి కూడ త్వరలో ఫలించనుంది.

**ఎమ్మెల్యే ఆల వల్లే సాధ్యం:**
**అన్నపూర్ణ శ్రీకాంత్, జడ్పీటిసి దేవరకద్ర మండలం**



కౌకుంట్ల కొత్త మండలంగా ఏర్పాటు కావ డానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృషి చాలా ఉంది. ఆయన వల్లే ఇది సాధ్య మైంది. కొత్త మండలంగా కౌకుంట్లను ఏర్పాటు చేస్తుండటంతో ఎమ్మెల్యే ఆల గ్రామస్థులకు ఇచ్చిన నెరవేరినట్లైంది. ఎమ్మెల్యే ఆలకు ఎప్పుడు రుణపడి ఉంటాం. దీంతో గ్రామస్థుల తరపున ఎమ్మెల్యే, మంత్రి, యంపీ, జడ్పీ ఛైర్మెన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు.

**చాలా సంతోషంగా ఉంది:**
**స్వప్నకిషన్‌రావు, సర్పంచ్ కౌకుంట్ల**



కౌకుంట్లను కొత్త మండలంగా ఏర్పాటు చేయడం చాలా సంతోషకరవిషయం. దీంతో ఏవైన సమస్యలు ఉంటే అవి త్వరగా పరిష్కారం కావడానికి ఆస్కార మేర్పడుతుంది. కొత్త మండలం ఏర్పాటు అవుతుండటంతో గ్రామస్థుల చిరకాలకోరిక నెరవేరింది. పరిపాలన సౌలభ్యం కోసం కొత్త మండలాన్ని ఏర్పాటు చేయాలన్న ఆలోచన చాలా మంచిది.

# ఆశ్రమ పాఠశాల.. ఆగడాలు చూడతరమా..?

భోజనంలో మెనూ పాటించడం లేదని ఆరోపణలు..
ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల మధ్య మనస్పర్థాలు..
పోలీసు స్టేషన్ లో ఫిర్యాదుతో ప్రచారం..
నిద్రావస్థలో అధికార యంత్రాంగం..



ఖిల్లాఘణపురంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల

**ఖిల్లాఘణపురం, నవంబర్ 20 ప్రభాతవార్త:** గిరిజన ఆవాస ప్రాంత నిరుపేద పిల్లలను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలనే సహుద్దేశంతో మారుమూల ప్రాంతంలో గిరిజన ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేసి తెలంగాణ ప్రభుత్వం లక్షలాది రూపాలయ నిధులను వెచ్చించి విద్యార్థుల ఉన్నతికి బంగారు బాటలు వేస్తున్న తరుణంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆగడాలు చూడతరయా అని మండలం లోని విద్యావంతులు అసహసం వ్యక్తం చేస్తున్నారు. వనపర్తి జిల్లాలోనే ఏకైక గిరిజన ఆశ్రమ పాఠశాల మండల కేంద్రంలో నెలకొల్పబడి 2022-23 విద్యాసంవత్సరంలో 305మంది విద్యార్థులు ప్రవేశాలు పొందగా 9మంది ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యా బోధన చేస్తున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించకుండా పచ్చిపులుసు అన్నంతో సరిపెడుతూ ఆకలి తీర్చడంలో దారుణంగా విఫలమవుతున్నారని ప్రచరంలో ఉంది. విద్యార్థులు పౌష్టికాహార లోపంతో తరుచుగా అనారోగ్యానికి గురౌతున్న సంఘటనలు కనిపిస్తున్నాయి. పాఠశాలలో 305మంది విద్యార్థులకు గాను నిత్యం 240మంది మాత్రమే పాఠశాలలో హాజరవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం తెలిసింది. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడానికి గుడ్లు, అరటిపండ్లు అందించాలనే నిబంధన ఉన్న పాఠశాలలో అరటిపండ్లు, గుడ్లు అరకొరకగా పెడుతున్నారని విద్యార్థులు వాపోయారు. తెలంగాణ ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలపై లక్షలాది రూపాయాలు ఖర్చు చేస్తున్న క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపంతో నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. విద్యార్థులు అనారోగ్యానికి గురై ఇంటిబాట పడుతుండంతో పాఠశాలలో హాజరుశాతం రోజు రోజుకు తగ్గిపోతుంది. విద్యార్థులు తినే ఆహారంలో పురుగులు, వెంట్రుకలు, రాళ్లు వస్తున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులచే బియ్యం బస్తాలు మోపిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు రగిలిపోతున్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో వలసలు వెళ్లే తల్లిదండ్రుల పిల్లలు అధికంగా ఉండడంతో కనీసం యోగక్షేమాలు చూసే వారు లేకపోవడంతో విద్యార్థులు దిక్కుతోచన స్థితిలో అష్టకష్టాలు పడుతూ కాలం ఎల్లదీస్తున్నారు. విద్యాలయంలో విద్యా బుద్దలు నేర్పే ఉపాధ్యాయులు తరుచుగా తగాదాలు పడుతూ పోలీసు స్టేషన్ లో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు తోటి ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు చేయడంతో ఆశ్రమ పాఠశాలలో అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయి. నాణ్యమైన భోజనం అందడంలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులు రాత్రిళ్లు రోడ్లపై తిరుగుతూ క్రమశిక్షణ లేకుండా కనబడుతున్నారని మండల కేంద్రంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయుల మధ్య మనస్పర్థాలు రచ్చకు ఎక్కడంతో పాఠశాలలో పరిస్థితి రోజు రోజుకు దిగజారి పోతుంది. పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయుడు పాఠశాలలో ఉన్న కంప్యూటర్ ను వినియోగించాడని, సాఫ్టవేర్ ను తస్కరించినట్లు పోలీసు స్టేషన్ ఫిర్యదు చేయడంతో విద్యా బుద్దులు నేర్పే గురువులే స్టేషన్ మెట్లు ఎక్కడం విడ్డూరంగా ఉందని మండల ప్రజలు భావిస్తున్నారు. విద్యాలయం దేవాలయంతో సమానం కానీ పాఠశాలలో ఉపాధ్యాయుల గొడవలు తారాస్థాయికి చేరాయి. ప్రధానోపాధ్యాయురాలు ఉద్దేశ పూర్వకంగా గత వారంఉపాధ్యాయుడిని పై అధికారులకు సరండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం చర్చనీయంశంగా మారింది. మండల పరిధిలోని ప్రభుత్వ ఉపాధ్యాయ యూనియన్‌లలో ఆశ్రమ పాఠశాల లో జరుగుతున్న విషయాలు ఆసక్తిగా మారి ఆశ్రమ పాఠశాల అధికారి డీటీ డీఈఓ కు వినతులు అందించే స్థాయికి వెళ్లిందని తెలిసింది. పాఠశాలలో జరుగుతున్న విషయాలపై డీటీ డీఈఓ ను వివరణ కోరగా దాటవేత సమాధానాలు ఇచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారి ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సమయంలో ఆసక్తికర విషయాలు వెలుగు చూసినట్లు సమాచారం. పాఠశాలలో ఆగడాలు జరుగుతున్న విధుల్లో అవకతవకలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోకుండా అధికార యంత్రాంగం నిద్రావస్థలో ఉందని మండలంలో ప్రచారం జరుగుతుంది. ఈవిషయం పై పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ని వివరణ కోరగా పాఠశాలలో ఎలాంటి సమస్యలు లేవని చెబుతూ పాఠశాలలో జరిగే వ్యవహారాలు బయటికి వెళ్లడం ఏంటని ప్రశ్నించడం కొసమెరుపు.

# మన్నెపురెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కునుఅందజేసిన మంత్రి నిరంజన్‌రెడ్డి

**పెద్దమందడి, నవంబరు 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన మన్యపురెడ్డికి రూ. 43 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. మన్యపురెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 43 వేలు మంజూరు చేసినట్లు అల్వాల గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డిలు తెలిపారు. మంజూరుకు సహకరించిన మంత్రికి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి గ్రామం తరపున వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి రఘుపతిరెడ్డి, మాజీ జడ్పీటిసి వెంకటస్వామి, వెల్టూరు సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన మంత్రి

# ఈ నెల 23న మక్తల్‌లో పర్యటించనున్న కలెక్టర్

**మక్తల్, నవంబరు 20 ప్రభాతవార్త :** ఈనెల 23వ తేదీన మక్తల్ మండలంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 26వతేదీన కోస్గి మండలంలో పర్యటించి అక్కడి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. మక్తల్, కోస్గి మండల పరిసర గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నీట్ ర్యాంకర్‌ను సన్మానించిన మంత్రి నిరంజన్ రెడ్డి...

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన గిరిజన విద్యార్థిని మూడావత్ దివ్యశ్రీ ఆల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన నీట్ ఫలితాల్లో 516 మార్కులతోరాష్ట్ర స్థాయిలో 30వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థిని తో పాటు తల్లిదండ్రులను అభినందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్, వైస్ ఛైర్మెన్ వాకిటి శ్రీధర్, గిరిజన సంఘం నాయక్ జాత్రు నాయక్, కౌన్సిలర్ కంచె రవి ఉన్నారు.



విద్యార్థిని దివ్యశ్రీని సన్మానిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

## ప్రాణం తీసిన వివాహేతర సంబంధం



మృతుడు రాజు (ఫైల్)

**మల్దకల్, నవంబరు 20 ప్రభాతవార్త :** వివాహేతర సంబంధం నేపథ్యంలో ఒక వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన జోగులాం గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని నాగర్‌దొడ్డి గ్రామంలో ఆదివారం వెలుగు చూసింది. స్థానిక ఎస్సై శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వెంకటరాములు అనే వ్యక్తి శనివారం రాత్రి చర్చికి వెళ్లడంతో అదే గ్రామానికి చెందిన బెల్లంరాజు (35) అనే వ్యక్తి వెంకటరాములు ఇంట్లోకి వచ్చాడు. వెంకటరాములు భార్య, రాజు ఇరువురు బాత్‌రూంలో ఉండగా ఊహించని విధంగా బాత్‌రూం వైపు వెళ్లిన వెంకటరాములు శబ్దాలు విని వెంటనే బయటకు వెళ్లి తన సోదరుడు వెంకటేష్‌కు చెప్పాడు. ఇద్దరు కలిసి రాజును రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని చెట్టుకు కట్టేసి గొడ్డలితో నరికారు. ఈవ్రంగా గాయపడిన రాజును ఆసుపత్రికి తరలించే లోపే మరణించాడు. గత కొన్ని సంవత్సరాలుగా మిత్రుడు వెంకటరాములు భార్యతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న నేపథ్యంలో ఇరువురిని పలుమార్లు హెచ్చరించడం, రాజుతో గొడవలు జరిగినట్లు సమాచారం. శనివారం రాత్రి ఇరువురు సన్నిహితంగా ఉండడం చూసి వెంకటరాములు అతని సోదరుడు వెంకటేష్ రాజును హతమార్చారని ఎస్సై ఆర్.శేఖర్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## శాలివాహన మండల నూతన కమిటి ఎన్నిక



మండల కమిటిని సన్మానిస్తున్న దృశ్యం

**మహ్మదాబాద్, నవంబరు 20 ప్రభాతవార్త:** మహ్మదాబాద్ మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘ జిల్లా స్థాయి అధ్యక్షులు కుమ్మరి బుగ్గన్న ఆధ్వర్యంలో అన్ని గ్రామాల కుమ్మరి వారితో సమావేశం ఏర్పాటు చేసి మండల స్థాయిలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మహ్మదాబాద్ మండల అధ్యక్షునిగా కుమ్మరి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి కరుణాకర్, కోశాధికారిగా పెద్ద శంకరయ్యను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులైన బుగ్గన మాట్లాడుతూ జిల్లా స్థాయిలోని కుమ్మరులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికైనా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని తెలియజేశారు. అలాగే మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మండలంలోని కుమ్మరుల అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రవిశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు బాలరాజు, కుమ్మరి కృష్ణయ్య, కుమ్మరి సాయప్ప, కుమ్మరి బ్రహ్మయ్య, మండలంలోని కుమ్మరులు పాల్గొన్నారు.

## పేదలకు శాలువాల పంపిణీ



పేదలకు శాలువాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**మక్తల్, నవంబరు20 ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో నిరుపేదలైన అనాథలకు ద్రోణాచార్య స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమి వారి ఆధ్వర్యంలో చలికాలం దృష్ట్యా రక్షణగా శాలువాలను బిజెపి యువమోర్చా ఉమ్మడి పాలమూరు జిల్లా నేత నరేందర్ సాగర్ అడ్వకేట్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్‌గౌడ్, ద్రోణాచార్య అకాడమి అధ్యక్షుడు కొలిమి రాకేష్‌శర్మ, పిఇటి బుక్క జగదీష్‌లు పంపిణీ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు అనిల్‌గౌడ్, నరేందర్ సాగర్ అడ్వకేట్‌లు మాట్లాడుతూ సమాజసేవ చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న ద్రోణాచార్య అకాడమిని వారు ప్రశంసించారు. మున్ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని కోరారు. మావంతు సహాయ సహకారాలు అన్ని వేళలా ఉంటాయన్నారు.

## రాష్ట్ర స్థాయి పరుగుపందెం పోటీలకు ఎంపికైన విధ్యార్థికి అభినందన



శివకుమార్‌తో ఉపాధ్యాయులు

**దేవరకద్ర, నవంబరు 20 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కౌకుంట్ల గ్రామానికి చెందిన ఓ విధ్యార్థి రాష్ట్ర స్థాయి పరుగుపందెం పోటీలకు ఎంపికయ్యాడు. దీంతో గ్రామంలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ విధ్యార్థికి గ్రామస్థులు,పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. కౌకుంట్ల గ్రామానికి చెందిన నీలి ఊషన్న మనుమడు డి.శివకుమార్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. అయితే ఇటీవల జరిగిన జిల్లా స్థాయి (ఈయం) స్టాండర్డ్ 400 మీటర్ల పరుగుపందెం పోటీలలో పాల్గొన్నాడు. ఈ పోటీలలో శివకుమార్ జిల్లా స్థాయి విజేతగా నిలవడంతో పాటు రాష్ట్ర స్థాయి పరు గుపందెం పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో శివకుమార్‌ను పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్థులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్‌హాఫ్ ప్రసంగిస్తూ శివకుమార్ గెలుపు గ్రామానికే గర్వకారణమన్నారు. ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్‌హాఫ్.పీఈటీ అంజమ్మలు శివకుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,గ్రామస్థులు అభినందించారు.

## నందిమల్ల సవారయ్య మృతి: నివాళులర్పించిన మంత్రి



**వనపర్తి టౌన్,నవంబరు 20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని టిఆర్‌ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ నందిమల్ల గణేష్ తండ్రి నందిమల్ల సవారయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందాడు. ఈ సందర్భంగా వారి ఇంటికి వెళ్లి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సవారయ్య మృతదేహం దగ్గర నివాళులర్పించారు. మంత్రి వెంట మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, కౌన్సిలర్లు కంచరవి, నందిమల్ల భువనేశ్వరి, చీరసత్యం, పిండం నాగన్న యాదవ్, మాజీ కౌన్సిలర్ పుట్టపాకల పార్వతమ్మ, నందిమల్ల శ్యామ్‌ప్రేమ్‌నాథ్‌రెడ్డిలు ఉన్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్‌రెడ్డి తల్లి దినకర్మకు హాజరైన మంత్రి నిరంజన్‌రెడ్డి సంతాపం తెలిపారు.

## సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థి ప్రతిభ

### జిల్లా స్థాయిలో రెండవ బహుమతి అందుకున్న జ్ఞానేశ్వర్



**పెద్దమందడి, నవంబరు 20 ప్రభాతవార్త:** 50వ జవహర్‌లాల్‌నెహ్రూ గణిత సైన్స్ పర్యా వరణ పరిరక్షణ ప్రదర్శనలో జ్ఞానేశ్వర్ అనే విద్యార్థి ప్రతిభ చాటాడు. జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల జగత్‌పల్లికి చెందిన జ్ఞానేశ్వర్ జిల్లా ద్వితీయ బహుమతి (ఫార్మర్స్ సేఫ్టీ స్టిక్) పొందడం జరిగింది. దీనికి గైడ్ టీచర్ వి. జ్యోతిర్మయి, విద్యార్థి జిల్లా పరిషత్ ఛైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి నుంచి మెమెంటో స్వీకరించారు. వీరిద్దరిని పాఠశాల జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## గ్రామానికి 5 సిమెంట్ బెంచీల బహుకరణ

**వెల్దండ, నవంబర్ 20, ప్రభాతవార్త:** వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామానికి చెందిన కేశమోని జయకృష్ణగౌడ్ తన తండ్రి జ్ఞాపకార్థం గ్రామ ప్రయాణీకుల సౌకర్యార్థం, ప్రధాన కూడలిలో 5 బెంచీలను ఏర్పాటు చేశారు. కాలే వెంకటేష్, కేశమోని మల్లేష్‌గౌడ్, గ్రామస్తులు జయకృష్ణగౌడ్‌ను అభినందించారు. అదే విధంగా గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.



# ప్రపంచ మత్స్యకార దినోత్సవం ఘనంగా నిర్వహించాలి..

**గ్రామగ్రామాన ముదిరాజ్ జెండా ఎగరాలి.. గ్రంథాలయ ఛైర్మెన్ లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వాకిటిశ్రీధర్..**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గ్రంథాల ఛైర్మెన్ లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వాకిటి శ్రీధర్

**వనపర్తి టౌన్,నవంబర్ 20 ప్రభాతవార్త:** నేడు ప్రపంచ మత్స్యకార్మి దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ముదిరాజ్ జెండా ఎగరాలని గ్రంథాలయ ఛైర్మెన్ లక్ష్మయ్య మున్సిపల్ ఛైర్మెన్ లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వాకిటి శ్రీధర్ పిలుపునిచ్చారు. అనాదికాలం నుండి ముదిరాజుల వెనుకబాటుతనాన్ని కారనమైనటువంటి ప్రభుత్వాలను గద్దె దించిన ఘనత ముదిరాజుల ప్రధానమైనటువంటి కోరికలు వెంటనే నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం తీరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం కార్మికులకు పనిముట్లు ఉచిత జీవిత భీమా కల్పించారని అన్నారు. అదేవిధంగా ముదిరాజుల మత్స్యకారుల ప్రధాన 6 డిమాండ్లను తీర్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చొరవ తీసుకొని ముదిరాజుల మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ముదిరాజ్‌ల ప్రధాన 6డిమాండ్స్ 1.విద్య ఉద్యోగాల్లో అనేక తరాలుగా జరుగుతున్న అన్యాయం నివారణ కోసం బీసీ-డీ నుండి బీసీ-ఎ లోకి మార్చే ప్రక్రియ బీసీ కమిషన్ ద్వారా వెంటనే చేపట్టాలి., 2. అన్ని జిల్లాల్లో ఫిషరీస్ సొసైటీల ఎన్నికలు పూర్తి చేసి తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ కు ఎన్నికలు జరిపించాలి., 3.మత్స్య సంపద దోపిడీ నివారణ కొరకు మత్స్య సంరక్షణ చట్టం ఏర్పాటు చేయాలి., 4.ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటు కొరకు రూ.1వెయ్యి కోట్లు కేటాయించాలి., 5.తెలంగాణ మత్స్యశాఖకు రూ.3వేల కోట్లు కేటాయించి వివిధ పథకాల రూపంలో మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలి., 6.తెలంగాణ ఫిషరీస్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి నదులు మేజర్ రిజర్వాయర్లలో భారీ ఎత్తున చేపల పెంపకాన్ని చేపట్టి తద్వారా వచ్చే ఆదాయాన్ని మత్స్యకారకు పంచాలి. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ మత్స్యకార తెలుగు సంఘం అధ్యక్షుడు కౌన్సిలర్ కాగితాల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ కంచరవి, మత్స్యకార జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా బాలరాజు, పట్టణ అధ్యక్షుడు ఎర్రమన్యం తదితరులుపాల్గొన్నారు.

# విజయవంతమైన నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాల యువ సమ్మేళనం..

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హాజరైన 1800మంది విద్యార్థులు..**




యువసమ్మేళనంలో మాట్లాడుతున్న ఎక్కా చంద్రశేఖర్



యువసమ్మేళనంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తున్న దృశ్యం



యువసమ్మేళనానికి హాజరైన విద్యార్థులు

**వనపర్తి టౌన్,నవంబర్ 20 ప్రభాతవార్త:** నైజాం విముక్తి స్వాతంత్ర్య అమృతోత్సవాల యువ సమ్మేళనం కార్యక్రమం విజయవంతమైంది. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో లక్ష్మీ కృష్ణ గార్డెన్ నిర్వహించిన ఈ సమావేశానికి వనపర్తి తో పాటు జిల్లాలోని అమరచింత, ఆత్మకూరు, పెబ్బేరు, కొత్తకోట, గద్వాల సమీప గ్రామ ప్రజలు, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు సుమారుగా 1800మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ చేపట్టారు. ఈ కార్యక్రమనాకి ముఖ్య అతిథిగా హాజరై ఎక్కా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆనాటి సాంఘీక, ఆర్థిక, మత, పాలనా పరిస్థితులను వివరిస్తూ మార్గనిర్దేశం చేశారు. రజాకార్ల ఆరాచకాలతో అట్టుడికిన గ్రామాలను ఆయా గ్రామ ప్రజలు ఎలా అడ్డుకున్నారో వివరించారు. దేశ భక్తితో ఆనాటి యువత ఆర్యసమాజం ద్వారా చేసిన త్యాగాలను మరువరాదని తెలిపారు. మత దరహంకారంతో నిజామ్ ప్రజల పైకి ఉన్మాదులను ఉసిగొల్పి చేసిన బైరాన్‌పల్లి సంఘటనలు తెలిపి హాజరైన యువతకు దేశభక్తి ఆవశ్యకతను బోధించారు. స్వర్ణముఖీ అకాడమీ వారు నిర్వహించిన సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నారు. ప్రముఖ గాయిని రోజామని తన పాట మాటలతో అలరించారు. దేశ భవితలో యువత పాత్రను రామన్న వివరిస్తూ నేటి సమకాలీన సమాజంలో యువకులు తమ విలువైన పాత్రను పోషించాలని, దుష్టపనబాగాలను గుర్తించి దేశభక్తితో మెలగాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల సేవా ప్రముఖ చంద్రశేఖర్, ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షుడు జానంపేట లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భాను ప్రకాష్ రెడ్డి, వివాహ కార్యవాహ పత్తికొండ రాములు, జిల్లా సహకార పోతుల అమరేందర్, కావలి వివిధ క్షేత్రాల సంఘాల విద్యార్థులు, పాల్గొన్నారు.

# న్యూడ్ కాల్స్ నిందితులను వెంటనే అరెస్టు చేయాలి..

**భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పి.కళావతమ్మ**




ధర్నా లో మాట్లాడుతున్న పి.కళావతమ్మ

**వనపర్తి టౌన్,నవంబర్ 20 ప్రభాతవార్త:** గద్వాల పోలీస్ సర్కిల్ పరిధి న్యూడ్‌కాల్స్, వీడియో రికార్డింగ్, ఫోటో స్క్రీన్ షాట్ కేసులో ప్రధాన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని భారతీయ జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పి.కళావతమ్మ డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి అంబేద్కర్ విగ్రహం వద్ద సమాఖ్య ఆధ్వర్యంలో ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. న్యూడ్ వీడియో రికార్డింగ్ చూపి బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు సంపాదించిన వ్యాపారులను, ఉద్యోగులను కూడా వదలొద్దని కోరారు. ఓ ప్రజా ప్రతినిధి కింద ఉండే కొందరు ఈ నేరంలో ప్రదానంగా ఉన్నారని వారిని వదిలేసి కేవలం కొసరు నిందితులు ముగ్గురిపై కేసు పెట్టి రిమాండ్ చేశారన్న ఆరోపణలు ఉన్నాయని అన్నారు. బాదిత మహిళాలు ఫిర్యాదు చేస్తే చర్యలె తీసుకుంటామని పోలీసులు చెప్పటం సరికాదని అన్నారు. ఫిర్యాదు చేస్తే ఇబ్బందులు ఎదురోవాల్సి వస్తుందని అధికార బలంతో బాదితులను బెదిరిస్తున్న వారిని పట్టుకోవాలని అన్నారు. బాదితుల్లో భయం తొలగించి భద్రత కల్పించి నిజాలను నిగ్గు తేల్చాల్సిన బాధ్యత పోలీసులదేనని అన్నారు. ప్రదాన నిందితులను అరెస్టు కు గద్వాలలోని పలు పార్టీలు, ప్రజాసంఘాలు ఈనెల 22న తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడికి మద్దతు ప్రకటించారు. అసలు దోషులు అరెస్టై జైలుకు వెళ్లేదాకా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహిళా ప్రజా సంఘాలు వారికి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే ఇటీవల వనపర్తి కమ్మరిగేరిలో 70ఏళ్ల ఆర్యవైశ్య మహిళను హత్య చేసి నగలను దోచుకుపోయిన దొంగలను త్వరగా గుర్తించి అరెస్టు చేయాలని కోరారు. మహిళా సమాఖ్య నాయకులు నవ్వోల్ల చెన్నమ్మ, గడమాల కురువమ్మ, చీపులి దేవమ్మ, తాటిపాముల దేవమ్మ, కౌసల్య, వెంకటమ్మ, బాలపీరమ్మ, పాన్‌గల్ మండల సీపీఐ మాజీ కార్యదర్శి శివకుమార్, కేతెపల్లి వార్డు సభ్యులు పెంటయ్య, సీనియర్ నాయకులు మాల కురుమయ్య నవ్వోళ్ల వేమన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకోవాలి

**టీడీపీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి**




**వనపర్తి టౌన్,నవంబర్ 20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం వాల్మీకులు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎస్టీ జాబితాలో చేర్చాలని 11వ రోజు రిలే నిరాహారదీక్షలు చేస్తున్న శిబిరాన్ని టీడీపీ జాతీయ పోలిట్‌బ్యూరో సభ్యులు రావు చంద్రశేఖర్ రెడ్డి సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం నుండి వాల్మీకిలు ఎస్టీ జాబితాలో చేర్చాలని పోరాటం చేస్తున్నారని వారి న్యాయ పరమైన డిమాండ్‌ను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. కేసీ ఆర్ ఉద్యమంలోను, ప్రభుత్వంలో కూడా హామీ ఇచ్చారని వారి మాట నిలుపుకొని వెనుకబడిన వాల్మీకిలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో ఎస్టీ జాబితాలో కొనసాగుతున్న లంబాడీ, ఎరుకలి, చెంచు, కొయ్యా తదితర కులాలకు నష్టం జరగకుండానే వాల్మీకిల జనాభా నిష్పత్తి ప్రకారం వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని అన్నారు. వాల్మీకిల ఉద్యమానికి తెలుగుదేశం పార్టీ మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. రావుల వెంట అచుతరామారావు, వెంకటయ్య యాదవ్, నందిమల్ల రామేష్, జమీల్, కొత్తగొల్ల శంకర్, బాలు నాయుడు, అనిల్ ఉన్నారు.

# ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం

**● 3% శాతం ఉన్నవారికి 10% రిజర్వేషన్లా..? ● బిసి పొలిటికల్ జెఎసి ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్**



**వనపర్తి ప్రతినిధి,నవంబరు20 ప్రభాతవార్త:** ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని బిసి పొలిటికల్ జెఎసి ఛైర్మన్ రాచాల యుగందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం వరపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి 103వ సవరణ చేస్తూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి 10% రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి బిసిల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచడానికి వచ్చిన ఇబ్బందులేమిటో చెప్పాలన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్లు ఇవ్వాలని రాజ్యాంగంలో ఎక్కడా లేదని, ఆర్థికంగా వెనుకబడిన సమూహంలో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు చోటు లేకపోవడం కుల వివక్షా కాదా అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో ఐదుగురు సభ్యుల బెంచ్ 3,2 తేడాతో 10% రిజర్వేషన్లను ఆమోదించడం బాధాకరమన్నారు.కేవలం 3% ఉన్న అగ్రవర్ణ పేదలకు 10 రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ వ్యతిరేకమని, రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని 9 మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 1993లో తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. డా.బి.ఆర్ అంబేద్కర్ మొదటి రాజ్యాంగ సవరణలో వెనుకబడ్డ వర్గాలు అనేవి కొన్ని కులాల సముదాయం తప్ప మరేమి కాదని చెప్పిన విషయాన్ని ప్రభుత్వాలు, కోర్టులు మర్చిపోవడం బాధాకరమని, భారత రాజ్యాంగ పీఠిక సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆమోదించడమే లక్ష్యమని చెబుతుందని తెలిపారు. గతంలో మండల్ సిఫార్సులు అమలు చేయొద్దన్న వారు ఈ అగ్రవర్ణ రిజర్వేషన్ల కోసం ఏకంగా చట్టం చేయడం కుట్రగానే భావించాల్సి ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు కావలి మధులత,అంజన్నయాదవ్, మహీందర్‌నాయుడు, శేఖర్‌గౌడ్, నరసింహానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మన్యంకొండలో ఘనంగా స్వామివారి తిరుచ్చిసేవ



**దేవరకద్ర, నవంబరు20 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరు చ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి స్వామి వారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవ స్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చ రణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వ హించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్క డ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు:** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవ పై ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ పురేందర్‌కుమార్, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మాయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.తెలిపారు.

## అదుపు తప్పి మిని కంటైనర్ బోల్తా

### డ్రైవర్‌కు తప్పిన పెను ప్రమాదం



**కొత్తకోట,నవంబరు 20 ప్రభాతవార్త:** అమడబాకుల సమీపంలోని 44వ జాతీయ రహదారిపై మిని కంటైనర్ అదుపు తప్పిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. డ్రైవర్ భాషా తెలిపిన వివరాల ప్రకారం బెంగుళూరు నుండి హైదరాబాద్‌కు పార్సిల్ లోడ్‌తో వెళ్తుండగా అదుపు తప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లిందని తనకు ఎలాంటి గాయాలు కాలేదని పార్సిల్‌లో ఉన్నకొన్ని వస్తువులు దెబ్బతిన్నట్లు ఆయన తెలిపారు.

## సరిహద్దు రాళ్లను తొలగించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



**కొత్తకోట,నవంబరు 20 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణ శివారులోని సర్వే నం. 924 వ్యవసాయ భూమిలో సరిహద్దు రాళ్లను తొలగించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బీసం పుల్లారెడ్డి అనే వ్యక్తి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ సరిహద్దులో ఉన్న హద్దు రాళ్లను సర్వే నం. 923 పొలాలు కొనుగోలు చేసుకున్న నవకాంత్‌రెడ్డి హద్దు రాళ్లను తొలగించారని ఈ విషయంపై సదరు వ్యక్తి పోలీసులను ఆశ్రయించారు. ఈ విషయంపై ఎస్సై నాగశేఖర్‌రెడ్డితో చరవాణిలో మాట్లాడగా ఫిర్యాదు అందిందని సదరు వ్యక్తిపై చర్య తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

# కోరిన కోర్కెలు తీర్చేదైవం శివాంజనేయస్వామి

◆ నేటి నుండి నార్లోనికుంటలో ఉత్సవాలు ప్రారంభం
◆ 24 తెల్లవారుజామున రథోత్సవం



నార్లోనికుంటలోని శివాంజనేయస్వామి దేవస్థానం

**దేవరకద్ర, నవంబరు 20 ప్రభాతవార్త:** కోరిన కోర్కెలు తీర్చేదైవంగా బాసిల్లుతున్నాడు దేవరకద్ర మండలం దేవరకద్ర మండలంలోని నార్లోనికుంటలో శివాంజనేయస్వామి. అంతటి విశిష్టత గల స్వామి వారి ఉత్సవాలను గ్రామస్థులు ప్రతి ఏడాది అత్యంతం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామి వారి ఉత్సవాలకు గ్రామస్థులు అన్నిఏర్పాట్లు చేశారు. ఈనెల 21 నుండి 24వరకు స్వామి వారి ఉత్సవాలు జరగనున్నాయి.
**విశేషోత్సవాలు:** దేవరకద్ర మండలం నార్లోనికుంటలోని శివాంజనేయస్వామి ఉత్సవాలు మంగళవారం ప్రారంభం కానున్నాయి. మొదటిరోజు స్వామివారి సన్నిధిలో ఉదయం 7లకు ప్రణవపతాకావిష్కరణ కార్యక్రమంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. అలాగే అఖండదీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 8లకు స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అలాగే శివరామకోటి జపయజ్ఞ గీతాజ్ఞాన యజ్ఞం సామూహిక గీతావహనం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 22న సామూహిక గీతావహనం, ఉపన్యాస కార్యక్రమాలు, 23న యజ్ఞపూజ, సామూహిక గీతావహనం, ఆశిర్వాదములు, పూర్ణాహుతి, తీర్థప్రసాదవితరణ, అన్నసంతర్పణ, అఖండ భజన, 24న తెల్లవారు జామున 4 గంటలకు రథోత్సవం కార్యక్రమాలను నిర్వహిస్తారు. అలాగే పల్లకిసేవ, స్వామివారి ఊరేగింపు, పుణ్యస్నానాలు, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ, అన్నసంతర్పన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. కావున భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులుకావాలని వారు కోరారు.
**ప్రతిరోజు సాయంత్రం ఉపన్యాసాలు:** ఉత్సవాల సందర్బంగా దేవస్థానం ఆవరణలో ప్రతిరోజు సాయంత్రం ఉపన్యాస ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శివరామకోటి జపయజ్ఞ సర్వాధ్యక్షులు, హైద్రాబాద్‌లోని ఘట్‌కేసర్ ఆత్మ భోధ పీఠం సదానంద యోగీశ్వరుల అధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అలాగే ప్రతిరోజు అఖండ భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

# దేశంలో రాజ్యాంగ విలువలను దెబ్బతీసే విధంగా నూతన విద్యా విధానం

◆ టీఎస్ యుటీఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి రవిప్రసాద్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రవిప్రసాద్ గౌడ్

**వనపర్తి టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయు కార్యాలయంలో ఆదివారం ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి యూటీఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి రవి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా సంస్కరణల పేరుతో విద్యారంగంలో తీసుకువస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానం 2020 మార్పు చేస్తూ చేసిన తీరు విద్యారంగంలో రాజ్యాంగ విలువలను దెబ్బతీసే విధంగా ఉందని ఉన్నత విద్యను పూర్తిగా బడా కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉందని, పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా ఉన్న ఈ పాలసీని వెనక్కి తీసుకోవాలని, దేశంలో విద్యను, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సన బాధ్యత విద్యార్థులపై, విద్యార్థి సంఘాలపై ఉందని అన్నారు. దేశంలో ప్రైవేటు యూనివర్సిటీలలో పేద విద్యార్థులకు రిజర్వేషన్లు ఇవ్వాలని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగుల చావులకు ఈ ప్రభుత్వాలు కారణమవుతున్నాయని, విద్యా, ఉపాధి అవకాశాల కోసం విద్యార్థులు పోరాటాలు ఉద్రిక్తం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, సహాయ కార్యదర్శి రాఘవ, జిల్లా కమిటీ సభ్యులు కుమార్, నాయుడు, నాయకులు మల్లేష్, అశోక్, సాయి, శివ, అక్బర్, శ్రీకాంత్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ విద్యుత్ మీటర్లలో లోపాలను సరిచేయాలి



సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ కలెక్టర్ కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**అమరచింత, నవంబర్ 20 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పాత మీటర్ల స్థానంలో కొత్తగా డిజిటల్ విద్యుత్ మీటర్లను సరఫరా చేస్తున్న విద్యుత్ బిల్లులు అధిక మొత్తంలో వస్తున్నాయని విద్యుత్ అధికారులు డిజిటల్ విద్యుత్ మీటర్లలో లోపాలను సరి చేయాలని సీపీఎం జిల్లా నాయకులు బి.వెంకటేష్ విద్యుత్ అధికారులను కోరారు. ఆదివారం మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో డిజిటల్ విద్యుత్ మీటర్ల లోపాలను సరి చేయాలని విద్యుత్ బిల్ కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామిరెడ్డిపల్లి గ్రామంలో పాత విద్యుత్ మీటర్లు తీసి డిజిటల్ మీటర్లు బిగించడం వల్ల విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయని తోణమే విద్యుత్ అధికారులు లోపాలను సరిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మోహన్, రాజు, శంకర్, అశోక్, రఘు, రాము, సూరి, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి నల్లచెరువులో కాయకింగ్ వాటర్ స్పోర్ట్స్



కాయకింగ్‌లో భాగంగా చెరువులో బోటింగ్ చేస్తున్న మాధవరావు సునీల్ వాల్మీకి

**వనపర్తి టౌన్, నవంబర్20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువులో నిర్వహిస్తున్న కాయకింగ్ వాటర్ స్పోర్ట్స్ జిల్లా ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటుందని టీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి తెలిపారు. ఇందులోభాగంగా లైవ్ జాకెట్ ధరించి స్విమ్మింగ్ చేయడం వల్ల ఫిజికల్ ఫిట్నెస్‌తో పాటు మానసిక ఉల్లాసం, ప్రశాంతత లభిస్తుందని అన్నారు. కాయాక్ ని వినియోగించడం నైపుణ్యం, చాకచక్యం రావడం వల్ల నీటిలో ఎంత దూరమైన ప్రయాణించేందుకు వీలు ఉంటుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు చెరువులు, రిజర్వాయర్లలో రాష్ట్ర ప్రభుత్వం వాటర్ స్పోర్ట్స్‌లో భాగంగా కాయకింగ్ పోటీలను కేరళ తరహాలో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా ఇందుకు కృసి చేసిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మాధవరావు సునీల్ వాల్మీకి తెలిపారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**శ్రీరంగాపురం, నవంబర్20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీరంగనాథస్వామి ఆలయంలో ఆదివారం ఏకాదశి సందర్భంగా ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం ఆచరింపబడినవి. గోపూజను ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం చివరి ఆదివారం ఏకాదశి సందర్భంగా విశేష పూజల నడుమ భక్తి శ్రద్దలతో ఈ వ్రతాన్ని దంపతులు ఆచరించారు. అనంతరం భక్తులకు ప్రసాదాల వితరణ చేశారు. కోరన కోరికలు తీర్చే స్వామి శ్రీ సత్యనారాయణ స్వామి ఏకష్టాల నుంచి అయినా విముక్తి కల్పించే స్వామి శ్రీ సత్యనారాయణ స్వామి అని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు తరలివచ్చారు. పండితులు శ్రీసత్యనారాయణ స్వామి వ్రత కథ మంత్రోచ్ఛరణ తో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమం నిర్వహించడంజరిగింది. ఈకార్యక్రమంలో అర్చకులు విష్ణు నారాయణ, కన్నయ్య, కిట్టుస్వామి, గోవిందు, ఆలయ సిబ్బంది మహేష్, దాసరి కృష్ణయ్య, రంగస్వామి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి రావుల పరామర్శలు

**వనపర్తి టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త:** పట్టణంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బాబర్ గృహానికి వెళ్లి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి గారి మాతృమూర్తి ఇటీవల మరణించారు. ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నారాయణ రెడ్డి మృతి పట్ల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

● టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి నాగరాజుగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న పీసీసీ మాజీ అధికారి ప్రతినిధి నాగరాజుగౌడ్

**అమరచింత, నవంబర్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి నాగరాజు గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పరిష్కచడంలో విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలనకు ప్రజలు వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన జోష్యం చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్య, ఉపాధి ఉద్యోగాలు కల్పిచడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా వైఫల్యం చెందారని ఆయన ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర వల్ల తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి జోష్ పెరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధాలనాలకు వ్యతిరేకంగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేసి ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీకి బహుమతిగా ఇస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెసన అధ్యక్షులు తులసిరాజు, అమరచింత టౌన్ అధ్యక్షుడు అరుణ్ కుమార్, మండల అధ్యక్షుడు జుబేర్ అహ్మద్, ఎస్సీసెల్ అధ్యక్షులు శ్యాం, హనుమంతు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అసౌకర్యాలను అధిగమించి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

● సింగిల్‌విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి



విద్యార్థులకు దుస్తులను నోటుబుక్స్‌ను పంపిణీ చేస్తున్న సింగిల్‌విండో అధ్యక్షుడు

**పెద్దమందడి, నవంబర్ 20 ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో అభ్యసిస్తున్న పేద విద్యార్థులు అసౌకర్యాలను అధిగమించి పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పెద్దమందడి సింగిల్‌విండో చైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ విద్యార్థులకు మంజూరైన దుప్పట్లు, నోట్‌బుక్స్‌ను సింగిల్‌విండో అధ్యక్షుడు విష్ణు వర్దన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్బంగా విష్ణువర్దన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చిత భోజనంతో పాటు దుస్తులను నోటుబుక్కులను, దుప్పట్లను ఇవ్వడం జరిగిందని విద్యార్థులు సద్వినియెగం చేసుకోని బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని అన్నారు. ఇష్టంగా చదువు కొని బంగారు భవిస్యత్తు తీర్చిదిద్దుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వం ఉచిత చదువుతో పాటు విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సదుపాయాల వసతులను కల్పిస్తుందని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ చంద్రయ్య, వార్డు సభ్యులు కురుమూర్తి, పుల్లయ్య యాదవ్, బీసీ హాస్టల్ వార్డెన్ కుమారస్వామి, ఏఎస్ఐ హరిచంద్రగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దైవ మార్గాన్ని అనుసరించాలి

-టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి



యజ్ఞ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, నవంబర్ 20, ప్రభాతవార్త:** మానవాళి యొక్క సుఖ శాంతి సౌభాగ్యము, ఆయురారోగ్య, ఐశ్వర్యములను కాంక్షించి లోకోద్ధరణతత్పరులగు మహనీయుల యజ్ఞయాగాది క్రతువులు, జప, తపములు, ప్రవచనములు, భజనల ద్వారా మనలో ఆధ్యాత్మికతను పెంపొందించుటకే స్వామి వారి కళ్యాణోత్సవాలను, యజ్ఞ హోమ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. ఆదివారం వెల్దండ మండలం గుండాల అంబరామలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో శ్రీమద్భగవద్గీత, విష్ణు సహస్రనాతమ యజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు శ్రీ సద్గురు మహర్షి మళయాళ యంతీంద్రాయ, శ్రీశ్రీశ్రీ నిత్య శుద్ధానందగిరి స్వామి, శ్రీశ్రీశ్రీ పరమాత్మా నందగిరి స్వామి, శివానంద స్వామి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై యజ్ఞ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వాములు, సర్పంచ్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రీక జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లుతాయనివారు పేర్కొన్నారు. సుఖమయమైన జీవితాన్ని మానవులు అలవర్చు కోవాలని, అలాంటి జీవితం ఒక్క అధ్యాత్మిక శక్తి ద్వారానే లభిస్తోందన్నారు. కార్యక్రమంలో సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, రుద్రారెడ్డి, రాజేష్‌కుమారెడ్డి, ద్యాప రాజిరెడ్డి, చల్లా శేఖర్‌రెడ్డి, చల్ల కోదండరాంరెడ్డి, శిశుపాల్‌రెడ్డి, గోళి వెంకట్‌రెడ్డి, యన్నం సక్కుభాయమ్మ, వర్కాలశేఖర్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, భక్తులు ఉన్నారు.

# తెలంగాణ రైతులను మోసం చేసిన సీఎం కేసీఆర్

-జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి



**కల్వకుర్తి, నవంబర్ 20, ప్రభాతవార్త:** తెలంగాణ రైతులను మోసం చేసిన సీఎం కేసీఆర్ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పంట రుణమాఫీ పేరుతో యావత్ తెలంగాణ రైతాంగాన్ని దగా చేశారని ఆయన ఆరోపించారు. రూ.1లక్ష లోపు రుణాలను మాఫీ చేస్తామని ఎన్నికల ప్రచారంలోను, శాసనసభలోను ప్రకటించి ఏండ్లు గడుస్తున్న ఇప్పటికి హామీ అమలుకు నోచుకోకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీకి సంబంధించి 2018 ఏప్రిల్‌న రూ.1లక్ష లోపు రుణమాఫీకి కటాఫ్ విధించి, విధి విధానాల ఖరారు చేసేందుకు 15 నెలల సమయం తీసుకొని 2020 మార్చి 17న జీవో విడుదల చేశారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తంగా47.40 లక్షలమంది రైతులకు సంబంధించిన రూ.24,738 కోట్ల రుణాలు మాఫీ చేయాల్సి ఉండగా ఇప్పటికి సగం మందికి కూడా రుణమాఫీ చేయకుండా రైతుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని ఆయన తెలిపారు. పేరుకు మాత్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లుగా పదుల్లో చూపిస్తూ వాస్తవంగా మాత్రం అందుకు విరుద్ధంగా చేస్తూ రైతాంగాన్ని నట్టేట ముంచిన ముసకారి ప్రభుత్వమని ఆయన సూచించారు. నాలుగేళ్లలో జరిగిన మాఫీ కేవలం రూ.763 కోట్లు మాత్రమే, దీంతో బ్యాంకర్లు రైతులను ఢిపాల్టర్లుగా చూపిస్తూ కొత్త రుణాలు ఇవ్వడం లేదన్నారు. రైతులు ఢిఫాల్టర్లుగా మారుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే రుణమాఫీ నిధులను విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిచో ప్రభుత్వంపై రైతుల పక్షాన పోరాటం, ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీకి నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, నవంబర్ 20, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ముదిరాజ్ భవన్‌లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాన్ని ఎన్నికల నిర్వహణాధికారి శ్రీనివాసులు, సీనియర్ ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్‌గౌడ్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులు క్యాసరపు వెంకటయ్యముదిరాజ్, ఉపాధ్యక్షులుగా క్యాసరపు వెంకటేష్ ముదిరాజ్, కార్యదర్శిగా పిల్లి దేవేందర్ ముదిరాజ్, డైరెక్టర్లు బాల కృష్ణ, పాండు, లింగమయ్య, యాదయ్య, శేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్య పారిశ్రామికాభివృద్ధికి తమ వంతు సహయ సహకారాలు అందిస్తామని, ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రతి సదుపాయాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కృష్ణ ముదిరాజ్, భయ్య మల్లయ్య, ఎర్ర శ్రీను, బొక్కల శ్రీను, బాదేపల్లి మల్లేష్, రామచంద్రయ్య, మారెపల్లి శ్రీను, క్యాసరపు తిరుపతి, చంద్రయ్య, రవితో పాటు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, నవంబర్20, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాఘాయపల్లి గ్రామానికి చెందిన సామ రామచంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులను ఆదివారం టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహయాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఆమనగల్లు వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, నాయకులు సుభాష్, రమేష్‌నాయక్, రూపం వెంకట్‌రెడ్డి, సతీష్, సుమన్‌నాయక్, రమేష్, మహేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## సబ్ ఏఈకి ఘన సన్మానం



హేమంత్‌గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**కొత్తకోట, నవంబరు 20 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణానికి చెందిన హేమంత్ గౌడ్ సబ్ ఎలక్ట్రికల్ ఏఈగా ఉద్యోగం వచ్చిన సందర్భంగా కొత్తకోట పట్టణం, మండల గౌడసంఘం ఆధ్వర్యంలో ఆదివారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఏఈగా పెద్దమందడి మండలంలో విధులు నిర్వహిస్తున్న హేమంత్‌గౌడ్‌ను జడ్పీ వైస్ ఛైర్మన్ వామన్‌గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటన్న గౌడ్‌లు శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా జడ్పీ వైస్ ఛైర్మన్ రామన్ గౌడ్ మాట్లాడుతూగౌడ కులస్తులు ఆర్థికంగా బలోపేతం అయి విద్యా, ఉద్యోగాల్లో బలపడాలన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ కృష్ణయ్యగౌడ్, శేఖర్ గౌడ్, సాయన్నగౌడ్, జనార్ధన్‌గౌడ్, నరెందర్‌గౌడ్, తిరుపతయ్యగౌడ్, రవిందర్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్, మన్యంగౌడ్, వెంకటయ్యగడ్ పాల్గొన్నారు.

## దివ్యాంగురాలికి ఆర్థిక సాయం



దివ్యాంగురాలికి ఆర్థిక సహయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

**కల్వకుర్తి, నవంబర్ 20, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన జయమ్మ దివ్యాంగురాలు అనారోగ్యంతో బాధపడు తున్నది. ఆదివారం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జయమ్మను పరామర్శించి ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5 వేల ఆర్థిక సహయాన్ని జయమ్మకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్, గ్రామ నాయకులు కాయితీ జైపాల్‌రెడ్డి, నంబి ఐలెన్, జంగయ్య, బాబు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, గణేష్, హసన్, షఫీ, శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## త్రైతాంత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



భగవద్గీత ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**కొత్తకోట, నవంబరు 20 ప్రభాతవార్త:** పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో ఆదివారం త్రైతాంత సిద్ధాంత ప్రభోద సేవా సమితి ఆధ్వర్యంలో భగవద్గీత ప్రచారం నిర్వహించారు. శ్రీమత ఏకైక గురువు తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అవార్డు గ్రహీత ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరులు రచంచిన ఆధ్యాత్మక త్రైతాంత గ్రంథాలను ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సేవాసమితి అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మల వివరాలు తెలుసుకోవడం వల్ల మధ్యత్మా ఆరాధనతో ధర్మస్థాపన జరుగుతుందన్నారు. భగవద్గీతలోని 16,17 శ్లోకాలను త్రైతాంత సిద్ధాంతానికి ఆధారమని అన్నారు. ప్రచారం నిర్వహించిన వారిలో బాలకృష్ణ, జహంగీర్, శంకరమ్మ, లక్ష్మి, పద్మ, రాములు, వేణుగోపాల్, వెంకటేష్, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్, గ్రామ కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా



కొండలుయాదవ్

**వెల్దండ, నవంబర్ 20, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న కొండలుయాదవ్ ఆదివారం టీఆర్ఎస్ పార్టీకి, గ్రామ కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి చేసిన వాగ్ధానాలను మరిచి అభివృద్ధిని అమడ దూరంలో ఉంచారని తెలిపారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైనందుకు రాజీనామా చేసినట్లు తెలిపారు.



రేస్‌ను తిలకిస్తున్న ప్రేక్షకులు

# రేస్.. హమారా.. షహర్ జోష్



## రయ్..రయ్ రేసింగ్ సందడి ❁ హోరెత్తిన నగరం



రేస్‌ను తిలకించడానికి వచ్చిన నగర మేయర్, సిపి

హైదరాబాద్, నవంబరు 20 ప్రభాతవార్త : రయ్ రయ్ శబ్దాలతో హోరెత్తిన హుస్సేన్ సాగర్ పరిసరాలు. అత్యంత వేగంగా దూసుకుపోతున్న కార్లు.. ప్రేక్షకుల కేరింతలతో హుస్సేన్‌సాగర్ పరిసరాల్లో సందడి నెలకొంది. వీటిని చూసేందుకు అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి కేరింతలు కొట్టారు. దూసుకెళ్తున్న కార్లను ఫోన్లలో బంధించేందుకు చాలా మంది ఆసక్తి కనబరిచారు. పురుషులతో పోటీపడి మహిళా రేసర్లు రయ్యూమంటూ కార్లను నడిపారు. కార్లు దూసుకెళ్తున్న శబ్దం కిలోమీటర్ల మేర వినిపించింది. ఇండియన్ రేసింగ్ లీగ్‌లో 12 కార్లు, 6 జట్లు, 24 మంది డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ పోటీల కోసం హుస్సేన్ సాగర్ చుట్టూ తెలుగు తల్లి ఫ్లైఓవర్, నెక్లెస్ రోడ్డు, మింట్ కాంపౌండ్, సచివాలయం చుట్టూ ట్రాఫిక్‌ను నిలుపుదల చేశారు. ఖైరతాబాద్ చుట్టుపక్కల కొన్ని రహదారులతో పాటు సాగర్ తీరంలోని మార్గాలు మూసివేయడంతో వాహనదారులు నరకం చవిచూశారు.

**వీక్షించిన మంత్రులు..** హుస్సేన్‌సాగర్ తీరంలో జరుగు తున్న ప్రతిష్టాత్మక ఇండియన్ రేసింగ్ లీగ్‌ను రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, మహమూద్ అలీ వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రులను రేసింగ్ నిర్వహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి మేయర్ విజయలక్ష్మీ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ, కోశాధికారి పుల్లెంల రవీందర్ కుమార్‌గౌడ్, టిఆర్‌ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి తలసాని సాయి తదితరులు పాల్గొన్నారు.

**కార్ రేసింగ్‌లో మరో ప్రమాదం..**

వరుస ప్రమాదాలతో కార్ రేసింగ్ ఆలస్యంగా జరిగింది. చెన్నై టర్బో రైడర్స్ మహిళా రేసర్‌కు గాయాలయ్యాయి. క్వాలిఫైయింగ్ రేసులో గోవా ఏసెస్ రేసింగ్ కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఐమాక్స్ మలుపు వద్ద కార్లు బారికేడ్‌ను ఢీకొట్టిన ఈ ఘటనలో ఇద్దరు రేజర్లకు గాయాలయ్యాయి. శనివారం మధ్యాహ్నం ట్రయల్ నిర్వహిస్తున్న క్రమంలోనూ ఐమాక్స్ వద్ద ఒక చెట్టు కొమ్మ విరిగిపడింది దీంతో అటువైపు నుంచి వేగంగా దూసుకొస్తున్న కారు ముందు భాగంలో కొమ్మపడింది. కారును ఆపి మెకానిక్ షెడ్‌కు తరలించారు. చిన్న మరమ్మతుల అనంతరం తిరిగి దూసుకెళ్లింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు ఎలాంటి ఇబ్బంది కలగలేదు.



ఇండియన్ రేసింగ్ లీట్ (ఐఆర్‌ఎల్) హుస్సేన్ సాగర్ పరిసరాల్లో కొనసాగింది. రెండో రోజు ఆదివారం రేసింగ్ ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది. ఉదయం 8 గంటల నుంచే సందర్శకులను గ్యాలరీల్లోకి అనుమతించారు. విదేశాల్లో ట్రాక్‌పై కార్లు పరుగెడుతుంటే టీవీల్లో చూసిన అభిమానులు.. ఇప్పుడు అలాంటి రేసులను నగరంలోనే వీక్షించారు. కొత్తగా నిర్మించిన ట్రాక్‌పై కార్లు పరుగులు తీశాయి. కళ్లు మూసి తెరిచే లోపు దూసుకెళ్తూన్న కార్లను చూసి చాలా మంది సంభ్రమాశ్చ ర్యాలకు లోనయ్యారు. గంటకు 200 కిలోమీటర్లకు పైగా వేగాన్ని నమోదు చేశారు. రెప్పపాటులో కార్లు రయ్యిన దూసు కెళ్లి కనుచూపుమేర నుంచి మాయమైపోయేలా రేసు కొనసా గింది. ఎన్‌టిఆర్ గార్డెన్ చుట్టూ హెచ్‌ఎండిఎ ఆధ్వర్యంలో సిద్దం చేసిన 2.7 కిలోమీటర్ల రేసింగ్ ట్రాక్‌పై కార్లు దూసుకెళ్లాయి. ఈ లీగ్‌లో పాల్గొన్న కార్లన్నీ పెట్రోలుతో నడిచేవి. కారు గరిష్ట వేగం 260కిలోమీటర్లు, 2.7 కిలోమీటర్ల ట్రాక్‌ను ఒక్కో కారు నిమిషం నుంచి ఒకటిన్నర నిమిషంలో చుట్టివచ్చేశాయి. రెప్పపాటు తో

**ఇదెక్కడి తీరు..వీఐపీ టికెట్ తీసుకున్నా అనుమతించరా?..**

ఇండియన్ రేసింగ్ లీగ్ ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతుందా అంటూ ఎదురుచూసిన కొందరు ఫ్యాన్స్‌కు నిరాశే ఎదురైంది. వీఐపీ టికెట్ తీసుకున్నా పలువురు ఫ్యాన్స్‌ను పోలీసులు లోపలికి అనుమతించలేదు. దీంతో అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. రూ.6వేల నుంచి రూ.12వేల వరకు ధర పెట్టి టికెట్లు కొంటే లోపలికి పంపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీఐపీ గ్యాలరీలో టికెట్ తీసుకున్న వారు వీఐపీలు, పోలీసుల కుటుంబ సభ్యులతో గ్యాలరీ నిండిపోయింది. ఓవర్ లోడ్ కారణంగా లోపలికి అనుమతించడంలేదని పోలీసులు చెప్పారు. దీంతో పలువురు అభిమానులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది.

# తిరుమలగిరి డంపింగ్ యార్డును తొలగించాలి





**కంటోన్మెంట్, నవంబర్ 20, ప్రభాతవార్త :** కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు తిరుమలగిరి కమ్యూ నిటీ హాల్‌ను పున రుద్దరిం చాలని, డంపింగ్ యార్డును వెంటనే తొలగించ కపోతే ఆందోళన కా ర్యక్రమాలను ఉధృ తం చేస్తామని కం టోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం 7వ వార్డు తిరుమలగిరి గాంధీ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన ని రసన ధర్నా కార్యక్రమానికి జె.ఎం.ఆర్.ముఖ్య అతిధిగా హాజరై ప్రసం గించారు. డంపింగ్ యార్డు వల్ల చుట్టుప్రక్కల వారు అనారోగ్యానికి గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శుభాకార్యాలు జరుపుకునేం దుకు ఏర్పాటు చేసిన గాంధీకమ్యూనిటీ హాల్‌ను డంపింగ్ యార్డుగా మార్చడంతో ప్రజ లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. డంపింగ్ యార్డు స్థలా న్ని కమ్యూనిటీ హాల్ స్థలానికి కెటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కోట్లాధి రూపాయల వ్యయంతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్ కుమార్, భాగ్యశ్రీ, లోకనాధం, నళిని కిరణ్, 7వ వార్డు శ్యామ్ యువసేన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా కంటోన్మెంట్ బోర్డు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్లే కార్డులు చేతబూని ధర్నా నిర్వహించారు.







లేపాక్షి దుకాణ ముఖద్వారం, అందుబాటులో ఉన్న ఫర్నీచర్

## ఘనంగా నాచారంలో లేపాక్షి అవుట్ లెట్

# ప్రథమ వార్షికోత్సవాలు

**వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కష్టమర్లకు పెరల్స్, డైమండ్స్ బహుమతులు**



లేపాక్షి ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, చిత్రంలో రీతా అగర్వాల్, యాజమాన్యం, లేపాక్షి సిబ్బంది తదితరులు

నాచారం, నవంబర్ 20 ప్రభాతవార్త: నాచారం ప్రధాన రోడ్డులో ఉన్న లేపాక్షి ఫర్నీచర్ అండ్ ఇంటీరియర్స్ ఫ్యాక్టరీ అవుట్ లెట్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు శాంతి సాయిజన్ శేఖర్ హాజరై వేడుకలను లాంఛనంగా ప్రారంభించి యాజ మాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఫర్నిచర్ ఇంటీరియర్స్ ఫ్యాక్టరీ అవుట్ లెట్ ఈ ప్రాంతంలో ఉండటం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అన్ని వర్గాల వారు కొనుగోలు చేసే విధంగా ఇక్కడ అన్ని రకాల ఫర్నిచర్స్ ఉన్నాయని చెప్పారు. అనంతరం సంస్థ ప్రొప్రేటర్ శ్యామ్‌కుమార్ అగర్వాల్, డైరెక్టర్లు గిరిష్‌కుమార్, రీతా అగర్వాల్ మాట్లాడుతూ విశాలమైన స్థలంలో ఏర్పాటు చేసి లేపాక్షి అవుట్ షోరూం స్టేట్ ఆఫ్‌ది ఆర్ట్‌గా వెలొగొందుతుందన్నారు. కష్టమర్లకు తగిన విధంగా ఇంటిరియర్ పూర్తి చేసేందుకు వివిద డిజైన్లలో గార్డెన్లతో పాటు రంగు రంగుల ఎంపిక ఇక్కడి ప్రత్యేకత అన్నారు. ఇక్కడి ఫర్నిచర్ ఫ్యాక్టరీ అవుట్ లెట్ నుంచి క్లయింట్‌కు డైరెక్ట్‌గా డెలివరీ చేయడం తమ లేపాక్షి ఫర్నీచర్ ప్రత్యేకత అన్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కష్టమర్లకు డైమండ్స్, పెరల్స్‌ను గిఫ్టుగా ఇస్తున్నామని వారు చెప్పారు.

# కురుమ గొల్లల సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్దపీట వేశారు

**హోంమంత్రి మహమూద్‌అలీ ■ కాళీమందిర్‌లో కన్నుల పండువగా సాగిన కురుమ సంఘం సమ్మేళనం**

**ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసిన నేతలు**



కురుమ సంఘం దసరా, దీపావళి 44వ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హోంశాఖ మంత్రి మహ్మూద్ అలీ తదితరులు

నార్సింగి, నవంబర్ 20 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని కురుమ గొల్లల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని హోంశాఖ మంత్రి మహ్మూద్ అలీ పేర్కొన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ లోని కాళీమందిర్ ఆవరణలో రాష్ట్ర కురుమ సంఘం దసరా, దీపావళి 44వ, సమ్మేళనం కార్యక్రమం ఆద్యాంత కన్నుల పండువగా సాగింది. మహిళలు అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆడి,పాడి ఆనందపరవశులయ్యారు. అలాగే చిన్నారులకు పరుగు పందెం, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించి అభినందిం చారు. పలువురు మహిళలు మహిమాన్విత ఆరె మైసమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహ్మూద్ అలీ మాట్లాడుతూ ఇతర దేశాలలో కేవలం రెండు, మూడు పండగలుంటాయని భారతదేశంలో ఏడాది పొడువునా పండగలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంద న్నారు. మనుషులందరిలో రక్తం ఎరుపుగానే ఉంటుందని, మన మంతా ఒక్కటేనని తెలిపారు. కుల, మత పట్టింపులకు పోకుండా అందరం కలిసిమెలిసి ఆనందంగా ఉందామన్నారు. పండగలు మనలో సోదర, సౌభా తృత్వాలను పెంచుతాయన్నారు. గత 50 ఏళ్లుగా నేను సదర్ ఉత్సవాలలో పాల్గొంటూ ఆనంద పడుతున్నానని తెలిపారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పతకాల వలన తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందు తుందన్నారు. మన రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ శాంతులతో, సోదరుల్లాగా కలిసి మెలిసి ఉండేలా ఆశీర్వదించాలని ఆరెమైసమ్మ అమ్మ వారిని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేషం మాట్లాడుతూ కురుమ గొల్లలు మాట ఇస్తే మడమ తిప్పబోరని తెలిపారు. కోకాపేట్‌లో సిఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రారంభమైన ఆత్మగౌరవ భవన నిర్మాణం వేగంగా జరుగుతుందని, త్వరలోనే సిఎం చేతులమీదుగా ఆ భవనంను ప్రారంభించుకొని అక్కడే భారీగా మళ్లీ ఓ సారి సమావేశం నిర్వహిస్తామన్నారు. గత నాలుగున్నర దశాబ్దాలుగా కురుమ లంతా కలిసి దసరా, దీపావళి సమ్మేళనం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ వేడుకలు కురుమల్లో ఐక్యత భావంను పెంచుతాయన్నారు. చెల్లని చెక్కులు ఇచ్చే రాజగో పాల్‌రెడ్డి అసత్య ఆరోపణలు చేయడంను కురుమ, గొల్లలు పట్టించుకోవడం లేదని, ఇటీవల తను చేసిన ధర్నాలో కురుమ ఏతరులే అధికంగా ఉన్నారన్నారు. నేషనల్ బ్యాంకుల్లో అకౌంట్లున్న కురుమ గొల్లలందరికి డబ్బులు వచ్చాయని, గ్రామీణ బ్యాంకుల అకౌంట్లున్న వారికి డబ్బులు రాలేదని, త్వరలో వచ్చేలా చూస్తామన్నారు. గొర్లు మేపేందుకు స్థలం లేదని, రూ.లక్షా 75.వేలు పెట్టి మనం ఇప్పిస్తే దళారులకు రూ.50 వేలు నష్టపోయి రూ.లక్షా 25.వేలకే లబ్దిదా రులు అమ్ముకుంటున్నారని, అందుకే నేరుగా లబ్దిదారుల అకౌంట్లలోకే రూ.లక్షా 75.వేలు వేయాలని సీఎంను మేము కోరామన్నారు. మా కోరిక మేరకే ఇటీవల ఆ డబ్బులు వచ్చాయన్నారు. ఓడిపోయిన బాధలో రాజగోపాల్‌రెడ్డి చిల్లర చేష్టలకు పాల్పడుతున్నారని, వాటిని మునుగోడు ప్రజలు నమ్మడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటక మాజీ మంత్రి రేవణ్ణ, గద్వాల జడ్‌పి చైర్ పర్సన్ సరిత, నాయకులు బండారు నారాయణ, దేవర కరుణాకర్, క్యామ మల్లేష్, శ్రీకాంత్, మల్లేష్, నర్సిహ్మా, అరుణ్ కుమార్, సూరి, ప్రేమ్‌రాజ్, పుష్ప నాగేష్, సంపత్, అమర్‌నాథ్, శ్యామల, కుమార స్వామి, బాలమణిలతో పాటు వందలాది మంది కురుమలు పాల్గొన్నారు.

# ఎక్కడ బ్రాహ్మణుడు భయరహితంగా ఉంటాడో ఆ రాష్ట్రం, దేశం సుభిక్షంగా వర్థిల్లుతుంది

**బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ**





నాగఫణి శర్మను సన్మానిస్తున్న సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 20, ప్రభాతవార్త : బ్రాహ్మణ సంఘాలు అన్ని సంస్థలుగా ఐక్యమత్యంతో సమాజహితం కోసం ఓ వ్యవస్థగా మారాలని అదే కలియుగంలో బలం అని బృహత్ ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ అన్నారు. ఆదివారం బ్రాహ్మణ ఐక్య వేదిక ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని పుచ్చలపల్లి లీలా ఫంక్షన్‌హాల్‌లో డా.ఏ.వి.ఆర్.మూర్తి అధ్యక్షతన కార్తికమాస వనసమారాధన మహోత్సవం జరిగింది. అవధాన ప్రక్రియ ఆరంభించిన ఎన్నెన్నో ఒరవళ్ళకు శ్రీకారం చుట్టి సహస్రవధానం ద్విసహస్రవధానం ప్రక్రియలతో బృహత ద్విసహస్రావధానిగా విశ్వఖ్యాతి గడించి 50ఏళ్ళు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న అవధాన ఫణి బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మకు బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ సత్కారం చేశారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ శరీరానికి శిరస్సు ఎలాగే సమాజానికి బ్రాహ్మణుడు అలా అని వ్యక్తి శ్రేయస్సు కన్నా సమాజ సంక్షేమమే బాధ్యతగా బ్రాహ్మణలు జీవిస్తారని కానీ వారి జీవనం దుర్భరంగా నిరాదరణకు గురైతొందని, బ్రాహ్మణులంతా ఐక్యంగా ఉంటే అది ఎంతో బలం అని అన్ని కులాలను, మతాలను ఆదరించేదే హైందవ ధర్మం అని అన్నారు. అమ్మ దయతో ఆ సరస్వతీ మాతనే నన్ను ఆవహించి నాచేత అక్షరం పలికిస్తుందని పదమూడవ ఏట ప్రారంభమైన రచనా ప్రయాణం ఎన్నో వేల కవితలు, గ్రంధాలు వ్రాశానని, కాశ్మీరు సమస్యపై మోడీ చేపట్టిన చర్యకు అనుగుణంగా విశ్వభారతం అనే గ్రంధం వ్రాయడం జరిగిందన్నారు. యాభై ఏళ్ళ తన అవధాన ప్రక్రియలో సహస్రావధానం ద్విసహస్రావధానం బృహ సహస్రావధానాలు వంటివి 1500లకు పైగా చేయడం జరిగిందని అన్నారు.

## భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన

# మహత్తర పోరాటం.. సాయుధ పోరాటం

**తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీశంకర్**





ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీశంకర్

హైదరాబాద్, నవంబరు 20 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో పాటే ప్రాణంగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో తెలంగాణ సాహితీ ఫెస్ట్ ప్రారంభమయ్యాయి. నిర్వాహక సంస్థ రాష్ట్ర కార్యదర్శి కె.ఆనందాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూలూరీ గౌరీ శంకర్ హాజరై ప్రసంగించారు. పాట తెలంగాణకు కాపలాదారి, సెంట్రి, రక్షణ కవచమ న్నారు. తెలంగాణ కవులు, రచయితల పోరు వారసత్వాన్ని కొనసాగిస్తూ మతత త్వానికి వ్యతిరేకంగా ఈ తరం కవులు, రచయితలు పాటలు రాయాల్సిన అవసరం ఉందని, కవితలల్లాలి అని, తెలంగాణ నేల అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ మతసామరస్యానికి తిరుగు లేని అడ్డ అని తమ కలాలతో గళాలతో చాటిచెప్పాలన్నారు. చరిత్రను వక్రీకరించే పనుల్లో మతోన్మాద శక్తులు పనిచేస్తున్నాయని అన్నారు. తెలంగాణ గంగా జమునా తెహజీబ్ సంస్కృతి అని కొనియాడింది మహాత్మగాంధీయేనని మరిచిపోయారని అన్నారు. అటు ఖాసీం రజ్వీ సైన్యానికి వ్యతిరేకంగా హిందూ ముస్లింలు కలిసి పోరాడారని, ఇటు హిందూ జమీందారులకు వ్యతిరేకంగా పోరాడిన వారంతా హిందువులేనని తెలంగాణ పోరాటాలను తిరగేస్తే స్పష్టమవు తుందని అన్నారు. మతం పేరుతో తెలంగాణ పోరాటాన్ని చూడడం చరిత్రహీనులు చేసే పని గానే భావించాలని, తెలంగాణకు మతంమత్తు మందును ఎక్కించాలని చేస్తున్న ప్రయత్నాలను ఇక్కడి ప్రగతిశీల శక్తులైన కవులు, రచయితలు, ప్రజాస్వామికవాదులు తిప్పికొట్టితీరుతారన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటం ఒక మతానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు, అది భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన మహత్తర పోరాటమని అన్నారు. ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న మాట్లాడుతూ ఆధిపత్య భవజాలానికి వ్యతిరేకంగా పాటలు రాయాలన్నారు. పాట సజీవమైందని, తెలంగాణ రావడానికి పాట ఎంతో తోడైందన్నారు. సుద్దాల హనుమంతు, గద్దర్ వంటి వారు పాటకు ప్రతినిధులుగా నిలిచారన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, ప్రముఖ సాహితీ, సినీ విమర్శకులు తెలకపల్లి రవి, ప్రముఖ సినీనటులు మాదాల రవి, సామాజిక కార్యకర్త, రచయిత్రి పిఏ.దేవవి, ప్రముఖ గాయనీ విమలక్క, కవి యాకూబ్, ప్రముఖ గీత రచయిత కె.దేవేంద్ర, ప్రజానాట్యమండలి రాష్ట్ర కోశాధికారి కట్టా నరసింహా, తెలంగాణ సాహితీ అధ్యక్షుడు వల్లభాపురం జనార్దన, ఉపాధ్యక్షుడు రాంపల్లి రమేశ్, కోశాధికారి అనంతోజు మోహానకృష్ణ, తంగిరాల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిన ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ ఐ.వి.వరప్రసాద్‌రెడ్డి వీడియో సందేశాన్ని పంపారు.

# వ్యభిచార ముఠా గుట్టురట్టు

**5గురు నిర్వాహకుల అరెస్టు**

గచ్చిబౌలి, నవంబరు 20 ప్రభాతవార్త : గచ్చిబౌలిలోని ఓ హోటల్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా గుట్టును రట్టు చేసి 5గురు నిర్వాహకులను అరెస్టు చేసిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్‌లో గల ఓయో హోటల్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్నారనే సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు ఎహెచ్‌టియు బృందంతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పంజాబ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు యువతులను రక్షించి రెస్క్యూ హోంకు తరలించారు. వీరితో పాటు వ్యభిచార కేంద్రాన్ని నిర్వహిస్తున్న బేగంపేటకు చెందిన మహ్మద్ సల్మాన్(23), మహ్మద్ అబ్దుల్ కరీం(36)లను అదుపులోకి తీసుకున్నారు. వీరు ఇచ్చిన సమాచారంతో ఈ కేంద్రం ముఖ్యనిర్వాహకులు మాసబ్‌ట్యాంకుకు చెందిన మహ్మద్ ఆదీం(31), టోలిచౌకికి చెందిన మహ్మద్ సమీర్(27), సోమాజిగూడకు చెందిన హార్బిందర్ కౌర్(29)లను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు మహ్మద్ అదీం దేశంలోని పలు ప్రాంతాల నుంచి యువతులను తీసుకువచ్చి, ఈ కేంద్రంలో ఉంచి వ్యభిచారం చేయిస్తున్నాడని, విటుల వద్ద 10వేల రూపాయలు తీసుకొని యువతులకు 2నుంచి 3వేల రూపాయలు చెల్లిస్తున్నాడని విచారణలో తేల్చారు. దీంతో పాటు మహిళా నిర్వాహకురాలు హార్బిందర్ కౌర్ బ్యాంకు ఖాతాల ద్వారా లావాదేవీలు నిర్వహించినట్లు గుర్తించారు. ఈమేరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## వరకట్న వేధింపులతో

# యువతి ఆత్మహత్య

బేగంపేట నవంబరు 20, ప్రభాతవార్త : భర్త,అత్తింటి వారు అదనపు కట్నం కోసం పెట్టే వేధింపులు తాళలేక శిరీషా (23) అనే వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. బేగంపేట పోలీ స్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. మౌలాలి సమీపంలోని కైలాసగిరి హెచ్‌బి కాలనీకి చెందిన గొల్లూరి పోశెట్టి ఆటో డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. అతని కూతురు శిరీషా(23)కు బేగంపేట బాలంరాయి అంబేద్కర్‌నగర్ కు చెందిన ఇటికె శివ (31)తో మార్చి 27వతేదీన వివాహం జరిగింది. పెళ్లి సమయంలో వరుడికి ఆరు తులాల బంగారం, ద్విచక్రవాహనం ముట్టజెప్పారు. మరో ఐదు లక్షల రూపాయలను కట్నంగా ఇవ్వడం కోసం ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందులో కొంత మొత్తాన్ని ముట్టజెప్పారు. మిగిలిన మొత్తాన్ని త్వరలోనే ఇస్తానని హామీ ఇచ్చాడు. మిగిలిన కట్నం ఇవ్వడంలో కొంత ఆలస్యం జరగడంతో పుట్టింటి నుంచి కట్నం సొమ్మును తీసుకు రావాలని భర్త శివ అతని కుటుంబ సభ్యులు శిరీషాను వేధించడం ప్రారంభించారు. తట్టుకోలేని బాధితురాలు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయాన్ని శివ బంధువు రవి అనే వ్యక్తి శిరీషా ఆత్మహత్యకు పాల్పడిన విషయాన్ని ఆమె తల్లి దండ్రులకు సమాచారం అందించారు. దీంతో వారు బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసారు. తన కుమార్తె మృతిపై అనుమానాలున్నాయని, అల్లుడు శివ, అతని తండ్రి ఈశ్వర్, తల్లి శాంతి బాయి వేధింపుల కారణంగానే తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు బేగంపేట అదనపు ఇన్స్‌పెక్టర్ డెబోరా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## యువకునిపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

### పోలీసులకు ఫిర్యాదు

బేగంపేట నవంబరు 20,ప్రభాతవార్త : పరేడ్ గ్రౌండ్ వద్ద నిలుచుని ఉన్న ఓ యువకుడిపై గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు అకారణంగా దాడి చేసిన ఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. సికింద్రాబాద్ జనరల్ బజార్ మహంకాళీ ఆలయం సమీపంలో నివసించే షారూఖ్ షేక్ అనే యువకుడు జ్యూయలరీ షాపులో పని చేస్తుంటాడు. శనివారం సాయంత్రం 6గంటల 30నిమిషాలకు సమయంలో వేరే వారితో మాట్లాడుతుండగా గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు తనపై అకారణంగా చేతులతో పిడిగుద్దులు గుద్దుతూ దాడి చేసారని,తాను ఎందుకు కొడుతున్నారు.మీరు ఎవరు అంటూ ప్రశ్నించినా వినిపించుకోకుండా దాడి చేసారని, ఈ దాడిలో తనకు ముఖం, నుదుటిపై గాయలయ్యాయని తనపై దాడి చేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు షారూఖ్ షేక్ పోలీసులకు ఫిర్యాదు చేసాడు. అతని ఫిర్యాదు మేరకు ఎస్సై ఆర్.జయచందర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.